## కామ్రేడ్ నరసింహ స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**వీపనగండ్ల జూన్ 20 నవభూమి** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి 30 వరకు కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభలు జరుగుతున్న సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో విద్యార్థి అమరుల యాది సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జితేందర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ,,,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని వారు అన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందని దీనికి నిదర్శనం నేటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడమే అన్నారు. పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల కోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహించి నక్సలైట్ల చేతిలో అమరత్వం పొందిన విద్యార్థి ఉద్యమ వేగు చుక్క నరసింహ స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేయాలన్నారు. అనంతరం కేరళలో జరగబోయే ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభల సందర్భంగా అమరుడు కామ్రేడ్ నరసింహ సోదరి చిట్టెమ్మ చేతుల మీదుగా స్వాతంత్రం,ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు గల ఎస్ఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర నాయకత్వానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తారా సింగ్ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నవీన్,శివ,చంటి,ప్రవీణ్, సమీర్, లోకేష్,బి.శివ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.





## అమ్మ మాట - అంగన్వాడీబాట కార్యక్రమంతో అంగన్వాడిల్లో 812 మంది పిల్లల నమోదు

### ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత



**మిర్యాలగూడ నవభూమి,జూన్ 19:-** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 12 నుండి 17వరకు నిర్వహించిన అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం వల్ల సుమారు 812 మంది పిల్లలు అంగన్వాడిల్లో చేరారని మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ మూడేళ్లు పూర్తైన బాలికలు279 మంది, బాలలు 587 మంది, నాలుగేళ్లు పూర్తయిన బాలికలు 104, బాలలు 205 మంది చేరారని తెలిపారు. అదేవిధంగా మూడేళ్లు పూర్తి చేసుకున్న 568 బాలికలు 653బాలురు మొత్తం 1221 మంది, నాలుగేళ్లు పూర్తయిన 522 మంది బాలికలు, 528మంది బాలురు మొత్తం 1050 మంది అంగన్వాడిల్లో కొనసాగుతున్నారని ఆమె తెలిపారు. అంగన్వాడి బాట ముగిసినప్పటికీ అంగనేడీల్లో పిల్లల నమోదు ఆగలేదని కొనసాగుతున్నదని ఆమె తెలిపారు. అంగన్వాడిల్లో పిల్లలకు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకుజరుగుతున్న లబ్ది గురించి ప్రచారం చేసి అంగన్వాడీలను బలోపేతం చేస్తామన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 19** పురపాలక కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని కావడం ఖాయమని దానికి అన్ని విధముగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ ప్రధాని కావడం లక్ష్యంగా పనిచేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వరకాల భాను, మండల ఉపాధ్యక్షుడు కర్నాటిగణేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్, ఎన్ ఎస్ వి ఐ టౌన్ ప్రెసిడెంట్ కుక్క అరుణ్, యువజన నాయకులు చేరాల మహేష్ ,ప్రశాంత్, సన్నీ ,అక్షయ్, తదితరులు ఉన్నారు.


## హత్నూర మండలంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**హత్నూర-నవభూమి:** హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా దౌల్తాబాద్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులతో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రావడం జరిగింది ఈ సందర్భంగా వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు చిన్నారులతో జరుపుకోవడం చాలా సంతోషమని ఆయన తెలిపారు అదేవిధంగా కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు కేక్ కటింగ్ చేయించి బిస్కెట్లు అరటి పండ్లు యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం చాలా సంతోషమని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు యూత్ కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు మణిదీప్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మధు యూత్ కాంగ్రెస్ నాయకులు సోయల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఫారుక్ చోటు శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నవీన్ వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్-నవభూమి** ఎఐసిసి నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ,అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ దేశంలో కుల గణనను చేసి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్న ఆశయంతో రాహుల్ గాంధీ తెలంగాణలో కులగణనను చేపట్టారని,కేంద్ర ప్రభుత్వం దీనిని అనుసరించి కులగణను చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని

# చూస్తే ఊరుకునేది లేదు

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తొట్ల మల్లేష్, చింతకింది మధుసూదన్
- ఎల్లవేళలా సంఘానికి విధేయులుగా ఉంటాం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి** జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తొట్ల మల్లేష్, చింతకింది మధుసూదన్ లు హెచ్చరించారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 14న వేంపల్లిలోని మంచిర్యాల గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా మూడో మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ లు జిల్లా కమిటీని ప్రకటించారని అన్నారు. జిల్లా ఇంచార్జ్ గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ఉండగా, రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టిస్తూ, సన్నాహక కమిటీల పేరిట సంఘాన్ని విభజించే ప్రయత్నం చేస్తూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి, రాష్ట్ర కమిటీలో చర్చించి ఇటీవలే ఒక కోర్ కమిటీ ఏర్పాటు చేశారని, కోర్ కమిటీ నిర్ణయాలకు వ్యతిరేకంగా జిల్లాలో ఇదివరకే కమిటీ ఉండగా మరో కమిటీ ఏర్పాటు చేసేందుకు, జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని, త్వరలోనే వారికి బుద్ధి వచ్చేలా రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘ సభ్యులు ఎవరు కూడా కొత్తగా వచ్చిన వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. త్వరలో రాష్ట్ర కమిటీ పత్రికా ముఖంగా పూర్తి వివరాలు తెలియజేస్తుందని అన్నారు. సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, సంఘం బలోపేతానికి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె లక్ష్మణ్, అరికిళ్ల జీవన్ బాబు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపతి సత్తయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు

# సమగ్ర కృషి : డాక్టర్ బి. రవి రాథోడ్



**మహబూబాబాద్ టౌన్ జూన్ 19, నవభూమి ప్రతినిధి:** గురువారం మహబూబాబాద్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వరల్డ్ సికిల్ సెల్ డే ధర్తి, ఆబా, జన్ బాగీదారి అభియాన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సికిల్ సెల్ అనీమియాను నిర్మూలించేందుకు కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఈ కార్యక్రమం అమలవుతుండగా, మహబూబాబాద్ జిల్లాలో జూలై 3వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ వ్యాధి ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో అధికంగా ఉంటుందని, జిల్లాలో సుమారు 2.5 లక్షల మంది పిల్లలు, వారి కుటుంబ సభ్యులను రక్షించడమే లక్ష్యమని వివరించారు. ఇప్పటి వరకు 2,32,000 మందికి సికిల్ సెల్ అనీమియా పరీక్షలు నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. సికిల్ సెల్ అనీమియా ఒక జన్యు సంబంధ రక్త వ్యాధి అని, ఎర్ర రక్త కణాలు సాధారణంగా గుండ్రటి ఆకారంలో ఉంటాయని, అయితే ఈ వ్యాధితో బాధపడేవారిలో అవి సికిల్ (కొడవలి) ఆకారంలో మారతాయని తెలిపారు. దీని వలన రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడి రక్తహీనతతో పాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ దేశి రామ్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనులు తమకు సికిల్ సెల్ వ్యాధి ఉందో లేదో తెలుసుకునేందుకు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని, దానికి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులోనే కనిపించడం ప్రారంభమవుతాయని, రక్తహీనత, జాండిస్, కీళ్ల నొప్పులు, శరీర వాపులు, తరచూ ఇన్ఫెక్షన్లు, చూపు సమస్యలు వంటి లక్షణాలు కనిపించవచ్చన్నారు. వాటిని నివారించేందుకు శుద్ధమైన నీరు ఎక్కువగా త్రాగడం, పోషకాహారం తీసుకోవడం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, వైద్యాధికారి మౌనిక, డిప్యూటీ డెమో కె. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు, సూపర్వైజర్ కె.ఎల్.ఎన్. స్వామి, లోక్య, పుష్పలీల, మౌనిక, కిరణ్మయి, హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## భవిత కేంద్రాల్లోని

# ప్రత్యేక అవసరాల పిల్లలకు పెన్షన్లు

- రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించా
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ నవభూమి జూన్ 19:-** ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు విద్యాశాఖ ద్వారా పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భవిత కేంద్రం నవీకరణ చేసిన అనంతరం సందర్శించి ఆమె మాట్లాడుతూ జిల్లాలో 33 మండలాల్లో భవిత కేంద్రాలున్నాయని వాటిని నవీకరణ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఒకొక్క కేంద్రంలో 18 నుండి 24 సంవత్సరాల ప్రత్యేక అవసరాల పిల్లలు ఉన్నారని ఆమె తెలిపారు. కేంద్రాల్లో పిల్లలకు ఫిజియోథెరపీ, విజన్ థెరపీ, స్పీచ్ థెరపీ ద్వారా వారి పరిస్థితి మెరుగుకై చర్యలు తీసుకోవాలని కోరారు. మానసిక లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 25 కేంద్రాలు పరిశీలించానని మిర్యాలగూడ కేంద్రాన్ని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ప్రత్యేక శ్రద్ధతో అదనపు ఏర్పాట్లు చేశారని మెచ్చుకున్నారు. భవిత కేంద్రం ప్రత్యేక అధికారిగా సబ్ కలెక్టర్ అమిత్ బాగోగులు చూస్తున్నారని ఆమె తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ చూపి ఎయిర్ కండిషనర్, టివి, ప్రత్యేక పరికరాలు సమకూర్చారని తెలిపారు. భవిత కేంద్రం పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు. భవిత కేంద్రంలోని పిల్లలకు పెన్షన్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు కేంద్రాల్లో మెరుగైన సేవలందించి ప్రయోజకులుగా మారేలా చేయాలనీ, కొత్త వారిని గుర్తించి నమోదు చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్, డిఎఓ, తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, డిఇఓ బి.బిక్షపతి, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎంఇఓ ఎల్.బాలునాయక్, కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.









## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి గురువారం ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచమ్మ గడ్డ తాండ శ్రీను నాయక్ తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన వారికి ముగ్గు పోసి ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కూడా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని శ్రీను నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తాండవాసులు, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకణాల తనిఖీ



**జన్నారం-నవభూమి :-** గురువారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ సహాయ సంచాలకులు బి.అనిత తనిఖీలు చేశారు. ప్రతి డీలర్ విత్తనం అమ్మేటప్పుడు కచ్చితంగా బిల్ ఇవ్వాలని సూచించారు. రైతు తీసుకెళ్లిన బ్యాగును గాని పత్తి ప్యాకెట్లను భద్రపరచుకోవాలని బిల్లును కచ్చితంగా విక్రయ కేంద్రాల నుండి తీసుకొని భద్రపరచుకోవాలి తీసుకున్న విత్తనంలో మొలక లోపం గాని కల్తులు గాని సమస్య ఎదురైనప్పుడు సంబంధిత వ్యసాయ శాఖ ను మరియు డీలర్ సంప్రదించ వలెను. పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవడం వలన భూమికి నత్రజని అందుతుంది అందువలన మనం వేసుకునే రెండు బ్యాగుల యూరియాను తక్కువగా వేసుకోవచ్చు. దీనివల్ల పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. మరియు రసాయన ఎరువులపై వెచ్చించే ఖర్చు తగ్గించుకునే క్రియలో భాగంగా నానో యూరియా మరియు నానో డిఏపి పై అవగాహన కల్పించారు. డీలర్లు సీడ్ , ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ రోజు వారి డేటాను కచ్చితంగా స్టాక్ రిజిస్టర్ లలో బిల్ బుక్ లలో మైంటైన్ చేయాలని సూచించారు. ఈపాస్ మెషిన్ ద్వారానే ఎరువుల విక్రయాలు జరపాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారిని పి.సంగీత మరియు తదితర రైతులు పాల్గొన్నారు.


## యుపిఎస్సి ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబాబాద్ టౌన్, జూన్ 19, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, బంజారాహిల్స్ రోడ్ నం.14, కెబీఆర్ పార్క్ ఎదురుగా ఉన్న ఎస్సీ స్టడీ సర్కిల్ అధ్యయన కేంద్రం ద్వారా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ఖూజ%) సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2025-26 విద్యా సంవత్సరానికి ఉచిత శిక్షణ కల్పించనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలకు మించకుండా ఉండాలి. దరఖాస్తులు ఆన్లైన్లో మాత్రమే [http://tsstudycircle.co.in](http://tsstudycircle.co.in) వెబ్సైట్ ద్వారా 2025 జూన్ 18 నుంచి జూలై 7 వరకు అందుబాటులో ఉంటాయని ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకుడు డాక్టర్ కె. జగన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జూలై 13న ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు బంజారాహిల్స్లోని స్టడీ సర్కిల్ కేంద్రంలో 10 నెలల పాటు ఉచిత వసతి, భోజన సదుపాయాలతో శిక్షణ కల్పించబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం పైన పేర్కొన్న వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు.

## బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

### పాలకుర్తి ఎంఈఓ పోతుగంటి నర్సయ్య

**పాలకుర్తి నవభూమి జూన్ 19** జనగామ జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి మేడం ఆదేశాల మేరకు..బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ జిల్లా పాలకుర్తి గ్రామంలో పాలకుర్తి ఎంఈఓ పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. శోభారాణి అధ్యక్షతన ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు ' విద్యార్థులకు పాటలు ,పల్లె సుద్దుల రూపంలో పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించారు ,ఈ సందర్భంగా సారధి కళాకారులు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని పిల్లలకు మెను ప్రకారం భోజన వసతి, బడులల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, టీం లీడర్ బానోత్ గణేష్, జనగామ శంకర్, కారుపోతుల సోమయ్య, కేమిటి కనకరాజు,సంజీవ్ నాయక్, పన్నీరు కనకరాజు, అనపర్తి స్వప్న ,రంజాన్, బి పద్మ, చల్ల వామంతి,చల్ల మమత ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో జోరుగా రెవిన్యూ సదస్సులు

- నేటితో ముగియనున్న భూ భారతి రెవిన్యూ సదస్సులు
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరిన తహశీల్దార్ నాగరాజు

**కాటారం,జూన్ 19 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ చట్టం 2025 ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సు లలో బాగంగా గురువారం రోజున 224 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కాటారం తహశీల్దార్ నాగరాజు తెలియచేశారు. గురువారం రోజున కాటారం మండలం లోని ప్రతాపగిరి,వీరాపూర్, మోరెపల్లి గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది తో కలిసి భూ సమస్యల పై రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసారు.గురువారం నిర్వహించిన మూడు గ్రామాల రెవిన్యూ సదస్సు లలో భూ సమస్యల పై ప్రతాపగిరి గ్రామంలో 73 దరఖాస్తులు,వీరాపూర్ గ్రామంలో 119 దరఖాస్తులు,మోరెపల్లె గ్రామంలో 32 మొత్తం 224 దరఖాస్తులు ఈ రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి స్వీకరించినట్లు కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలియజేసారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం రెవిన్యూ సదస్సులు శుక్రవారంతో ముగుస్తాయని తహశీల్దార్ నాగరాజు తెలియచేశారు.ఈ కార్య క్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు,భూ భారతి మండల కో ఆర్డినేటర్ కొట్టే శ్రీహరి,రెవిన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు ఉచిత శిక్షణ - దరఖాస్తులకు ఆహ్వానం

**మహబూబాబాద్ టౌన్ జూన్ 19, నవభూమి ప్రతినిధి:** సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) పరీక్ష%-%2026 కోసం బీసీ స్టడీ సర్కిల్, లక్ష్మీనగర్ కాలనీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 10 నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎస్. లక్ష్మణ్ తెలిపారు. ఈ కోచింగ్ శిక్షణ 25.07.2025 నుండి 30.04.2026 వరకు కొనసాగుతుంది. మొత్తం 150 మందికి శిక్షణ కల్పించనున్న ఈ కార్యక్రమంలో 100 మందిని ప్రత్యేకంగా అన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా, 50 మందిని గతంలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన వారిలోంచి ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.అన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ 2025 జూలై 12న నిర్వహించబడుతుందని తెలిపారు. గతంలో ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో పాటు దరఖాస్తు ఫారంలను 2025 జూన్ 16 నుండి జూలై 8 వరకు స్వయంగా TGBCESDTC కార్యాలయం, రోడ్ నెం.8, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ - 500059 నందు సమర్పించవలసి ఉంటుంది.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.5,000 స్టైఫండ్, ఒక్కసారి రూ.5,000 బుక్ ఫండ్, వసతి మరియు గ్రంథాలయ సదుపాయాలను ప్రభుత్వం ఉచితంగా కల్పించనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు [www.tgbcstudycircle.cgg.gov.in] (http://www.tgbcstudycircle.cgg.gov.in) వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు వివరాలు పొందవచ్చు. మరిన్ని సమాచారం కోసం హైదరాబాద్ కార్యాలయ నెంబర్లు 040-29303130, 040-24071178, సెల్ 7780359322, అలాగే హనుమకొండ నెంబర్ 0870-2571192లను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి నవభూమి జూన్ 19** పార్లమెంట్ సభ్యులు జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని, జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించచారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి గురువారం ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాహుల్ గాంధీ నిజాయితీ, ధైర్యం, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతకు ప్రతీక. భారత రాజకీయాల్లో ఆయన పాత్ర అపూర్వమైనది. యువతకు ఆదర్శంగా నిలిచేలా ఆయన నడిచిన మార్గం, పోరాటం ప్రేరణ కలిగించేవిగా ఉంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,పట్టణ అధ్యక్షులు,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,జిల్లా మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ మధార్, పాలకుర్తి మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య,ఎస్సి సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్,సీనియర్ నాయకులు పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్,కామరపు సునీల్,మండల నాయకులు,పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## పల్లె బాట కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్:

**పాలకుర్తి నవభూమి జూన్ 19**జనగామ జిల్లా దేవరుప్పుల మండల పరిధిలోని చౌడూరు గ్రామం, రంభోజిగూడెం, నల్లకుంటా తండా గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా పర్యటించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రజలతో నేరుగా మమేకమయ్యారు.ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు విని, వారి జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించారు.ప్రజలు స్వాగతంతో టీపీసీసీ ఝాన్సీరెడ్డిని పలకరించగా, తాగునీటి సమస్య, రహదారి అభివృద్ధి, గిరిజన సంక్షేమ పథకాలు, ఆరోగ్య సదుపాయాల కొరత వంటి పలు అంశాలు దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... చౌడూరు, రంభోజిగూడెం, నల్లకుంట తండా వంటి గ్రామాల్లో ప్రజల జీవనశైలి, విధానాన్ని తెలుసుకున్నారు, ప్రతి పల్లె అభివృద్ధి చెందాలి అంటే ప్రజల వంతు భాగస్వామ్యం కూడా అవసరం.మేము నాయకులుగా మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసేందుకు కట్టుబడి ఉన్నాం.ఈ పల్లెల అభివృద్ధి మన పార్టీ నాయకత్వంలోనే సాధ్యం.ముఖ్యంగా పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఎంతో శ్రమతో పనిచేస్తున్నారు. ప్రజల పట్ల ఆమె చూపే కృషి, వినయం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న వయసులోనే ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తోంది అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళా సంఘాలు,యువత,పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### బడిబాటతో విద్యార్థులు

# మళ్లీ బడిపట్టాలు : జిల్లాలో 3616 చేరికలు



**మహబూబాబాద్ టౌన్ జూన్ 19, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం వరకు జిల్లావ్యాప్తంగా 3616 మంది విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ఇది జిల్లాలో విద్యాభివృద్ధికి, ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తోంది.గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఎంఈఓలు, సంబంధిత ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల పరిస్థితులను విశ్లేషించి, నూతన పరిష్కార మార్గాలను చర్చించారు.ఈ సందర్భంగా డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది బడిబాట కార్యక్రమాన్ని పలు ఆవిష్కరణలతో నిర్వహిస్తున్నామని, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం ద్వారా డీపీఆర్ఓ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞలు, సోషల్ మీడియా (ఫేస్‌బుక్, వాట్సాప్), ఇంటింటా మొబైల్ మైక్ ప్రచారం, సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రుల సమావేశాలు వంటి కార్యాచరణలు చేపట్టి విద్యపై అవగాహన పెంచుతున్నామని అన్నారు.బడిపండగ అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా జిల్లాలో విద్యాపట్ల చైతన్యం కల్పించి ఈరోజు వరకు 3616 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించగలిగాం. అదేవిధంగా, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల పరిసరాల్లో పిల్లలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తూ, శూన్య పర్యావరణం నుంచి సంపూర్ణ పాఠశాల వాతావరణం వైపు మేము ముందడుగులు వేస్తున్నాం. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా చేయాలన్నదే మా సంకల్పమని అన్నారు.మూతబడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించేందుకు ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం, ప్రోత్సాహం కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే, ఇటీవల ఏర్పడిన కొత్త మండలాల్లో స్కూల్ కాంప్లెక్స్ పునర్వ్యవస్థీకరణపై చర్చించామని తెలిపారు.జిల్లా విద్యాశాఖ సమర్థవంతమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని, ప్రతి పాఠశాలా ప్రాంగణం విద్యార్థులతో కళకళలాడేలా చేయడం తమ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

### భూ సమస్యల పరిష్కారానికి

# చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు

- తక్షణమే పరిష్కారమైన మహిళా రైతు సమస్య
- జిల్లా కలెక్టర్, రిజ్వాన్ బాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 19** ఏళ్ళ తరబడి పెండింగ్లోని భూసమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం బచ్చన్నపేట మండలం లక్ష్మ పుర్ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు.ఈసందర్బంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు.వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.దరఖాస్తుల స్వీకరణ ,హెల్ప్ డెస్క్, రిజిస్టర్లను పరిశీలించి అధికారులకు పలుసూచనలుచేశారు.సాంకేతికఅంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు.ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడి కక్కడే పరిష్కరించాలని సూచించారు.దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు.ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్ర స్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలోపెట్టుకొనివివరాలనమోదులో తప్పిదాలకుతావులేకుండాచూడాలన్నారు.అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకుసార్థకతచేకూరి,భూసమస్యలు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.సదస్సు లో భాగంగా అదే గ్రామానికి చెందిన నూకల సాత్విక అనే మహిళా రైతు పాస్ బుక్లో తప్పుగా తన పేరు స్వాతిక అని పడడంతో.ఈనాటి రెవెన్యూ సదస్సులో తన పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకుంది.వెంటనే తహసీల్దార్ స్పందించి.. భూభారతిపోర్టల్లోఆమెపేరునుసవరించారు ఈకార్యక్రమంలోతహసీల్దార్ ,డిటి, తదితరులు పాల్గొన్నారు

### భూభారతిలో స్వీకరించిన దరఖాస్తులను

# వేగవంతంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్, రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్19** భూ భారతిలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్ఎఫ్బి ఎస్) సన్న బియ్యం బిఎల్ఓలకు శిక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ (రెవెన్యూ)తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూభారతిలో స్వీకరించిన దరఖాస్తులు వేగవంతంగా పరిష్క రించేందుకు ప్రణాళిక బద్ధంగావెళ్లాలన్నారు. ప్రతిఒక్క దరఖాస్తును క్షుణ్ణంగాఅధ్యయనం చేయాలని పొరపాట్లు చేయకూడదన్నారు. వాస్తవాలను పరిగణలోనికి తీసుకోవాలని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించా లన్నారు. సర్వేనెంబర్ మిస్ మ్యాచ్ అయితే నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరమని, అలాగే రికార్డ్ లో ఆధారాలు లేనట్లయితే నోటీసులిచ్చి సంజాయిషీతో పరిష్కరించాలన్నారు.సాదాబైనామా, అసైన్డ్లండ్ లను దశల వారీగా పరిష్క రించాలన్నారు.జిల్లాలో జాతీయ కుటుంబ లబ్ధి పథకానికి దరఖాస్తు చేసుకున్న వాటిని మండలాల వారీగా విభజించి పర్యవేక్షణ చేసినివేదికఅందించాలన్నారు.సన్నబియ్యం పంపిణీ వేగవంతంగా చేపట్టేందుకుడీలర్లతో సమావేశం ఏర్పాటుచేసి తగుచర్యలు తీసుకోవాలన్నారు.బిఎల్వో లకు శిక్షణ ఇచ్చేందుకుగాను మండల స్థాయిలో అనువైన ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు అలాగే పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తుల పరిశీలనను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.ఈసమీక్ష సమా వేశంలో జనగామ స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతు నాయక్, జిల్లా సివిల్ సప్లై డిఎం హతిరామ్, తాసిల్దార్లు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

**భూపాలపల్లి,జూన్ 19, నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కు నూతనంగా వచ్చిన కాటారం డీఎస్పీ సూర్యనారాయణ శుక్రవారం రోజున మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువకులు బానిసలు కావద్దని అన్నారు. ఇటీవల నూతనంగా డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరంమహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ సూర్యనారాయణ మీడియాతో మాట్లాడారు.ఈ నెలలో మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద గోదావరిలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన ఆరుగురి కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు.మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద సూచన,హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.రాబోవు వర్షాకాలంలో గోదావరిలో నదీ ప్రవాహ తీవ్రత లోతు ఎక్కువ ఉంటుందని గోదావరి లోకి ఎవరు ఈతకు వెళ్లొద్దని, అలాగే జాలర్లు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ తెలిపారు.మండల పరిధి లోని జాతీయ,రాష్ట్ర స్థాయి రోడ్ల మీద పశువులను (ఆవులు,గేదెలు) విడిచి పెట్టరాదని,అలా చేస్తే వాటిని గ్రామ పంచాయతీ ద్వారా స్వాధీనం చేసుకొని గోశాల కు తరలిస్తామని తెలిపారు.ట్రాక్టర్లను,బైకు లను ఇతర మోటార్ వాహనాలను మైనర్లకు ఇవ్వ కూడదని,ఒకవేళ ఇస్తే తల్లిదండ్రుల మీద వాహన యజమానుల మీద కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు.మత్తు పదార్థాలైన గంజాయి,గుడుంబాలకు యువతరం దూరంగా ఉండాలని,ఒకవేళ గంజాయి సేవిస్తే వాళ్లపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ రామచంద్ర రావు, మహాదేవపూర్ రెండవ ఎస్ఐ,పి ఎస్ఐ సాయి శశాంక్ పాల్గొన్నారు.




## స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు

**మహబూబాబాద్ టౌన్ జూన్ 19, నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 24వ తేదీన ఉదయం 7:30 గంటలకు మహబూబాబాద్ పట్టణంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహించబడనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌లో 2025%-%26 విద్యా సంవత్సరానికిగాను నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపిక ప్రక్రియ మూడు అంచెలుగా కొనసాగుతుందని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఇప్పటికే ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయి ఎంపికకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 18 మండలాల నుండి ఎంపికైన విద్యార్థులు జూన్ 24న ఉదయం 7:30 గంటలకు ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి సెలెక్షన్‌కు నిర్దేశిత సమయానికి హాజరుకావాలని కోరారు.ఇతర వివరాలకు 9440630681 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## నూతన డీఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు





**కాటారం,జూన్ 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కు నూతనంగా విధుల్లో చేరిన కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ను శుక్రవారం రోజున కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానం చేశారు.మండలంలోని పలు సమస్యలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డీఎస్పీ సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశ వర్ధన్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల జక్కిరెడ్డి,గంగిరెడ్డి లచ్చిరెడ్డి,తాళ్ళ లచ్చిరెడ్డి, ప్రతాపగిరి మాజీ ఎంపీటీసీ మహేష్ రవీందర్ రావు,ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు కొట్టే శ్రీశైలం, భూ భారతి మండల కో ఆర్డినేటర్ కొట్టే శ్రీహరి,కొట్టే జనార్దన్,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య,మోత్కూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుల సత్తా ఏంటో ప్రభుత్వానికీ చాటి చూపాలి

**బీసీ ఐక్య చైతన్య సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు,ఆకారపు.మోహన్**



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 19** రాష్ట్రంలోని బీసీ నాయకుల సత్తా ఏమిటో ప్రభుత్వానికీ చాటి చూపాలని బీసీ ఐక్య చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఆకారపు.మోహన్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా,ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు సర్పంచ్,ఎంపీటీసీ,ఎంపీపీ, జడ్పీటీసీ ప్రజా ప్రతినిధులుగా బీసీ కులాలు అధిక సంఖ్యలో పోటీ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ పార్టీలకు బీసీల సత్తా ఏంటో చాట వలసిన అవసరం ఉందన్నారు. ఎక్కువగా 90 శాతం వరకు గెలవవలసిన అవసరం ఉన్నప్పుడే రాజకీయ పార్టీలు తలవంచడం జరుగుతుందన్నారు. లేదంటే వారి జెండాలు మోయవలసిన పరిస్థితికి వస్తుందన్నారు బీసీల మంతా ఏకమైదాం చేయి చేయి కలుపుదాం తెలంగాణలో బీసీ జెండానుఏగరవేద్దామన్నారు.మహాత్మజ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అను గుణంగా బీసీలను ఏకం చేద్దామన్నారు. రాబోయే 2028 లో బీసీ ముఖ్యమంత్రి అయ్యేంతవరకు పోరాటాల ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు చేయి చేయి కలిపి ఉద్యమం చేద్దామన్నారు.

జై బిసి జై జ్యోతిరావు పూలే జై కొండా లక్ష్మణ్ బాపూజీ జై జై బీసీ అని బీసీ ఐక్య చైతన్యసమితి రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్ అన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు క్రీడా పోటీలు ప్రారంభం

**మహాముత్తారం జూన్19 నవభూమి:** స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు క్రీడా పోటీలు ఎంఈఓ మండల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాముత్తారం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఆవరణలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి పర్యవేక్షించారు. ఇందులో కో కన్వీనర్ జ్యోతి ఇతర పిఈటిలు, ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు. ఇక్కడ గెలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడతారని ఎంఈఓ మండల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
శుక్రవారం
20 జూన్ 2025

## ప్రభుత్వ బీసీవసతి గృహాలను సద్వినియోగపరచుకోగలరు

◆ జనగామ బీసీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిణి, ఎ.సృజన

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 19** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు బీసీ వసతి గృహాలను సద్వినియోగ పరచుకోవాలని జనగామ సంక్షేమ అధికారిణి ఎ.సృజన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల్లోని నెల్లుట్ల గ్రామంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. వసతి గృహంలోని సౌకర్యాల వివరాలను తెలిపారు. వసతి గృహంలో ప్రతి విద్యార్థికి ప్రతి రోజూన ఉదయం పాలతో రాగి జావా,అరటి పండు గ్రుడ్డుతో కూడిన పౌష్టిక ఆహారం,స్నాక్స్, వారానికి రెండుసార్లుమాంసాహారం,నాలుగు జతల యూనిఫామ్స్, బెడ్షీటీ,కార్పెట్,నోట్ బుక్స్, కాస్మోటిక్ చార్జెస్,పదవ తరగతి విద్యార్థులకు ట్యూటర్ ద్వారా ప్రత్యేక తరగతుల శిక్షణ, స్టడిమెటీరియల్, ప్యూరి ఫైర్ వాటర్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వసతి గృహంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం జనగామ( ప్రీ మెట్రిక్),బీసీ బాలుర వసతి గృహం నర్మెట మండలం నందు ప్రవేశాలకు ప్రారంభించడం జరిగిందనీ ఈయొక్క అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని పూర్తి వివరాలకు 9160001439 అనే నంబరును సంప్రదించగలరని బీసీ వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ.సృజన కోరుతున్నారు.



## చీకటి కళ్ళల్లో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

### ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి





**భూపాలపల్లి,జూన్ 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పొరల సమస్యతో బాధపడే నిరుపేద వృద్ధుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసి వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి వారిని కరీంనగర్ లోని చల్మెడ ఆనంద రావు ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం జరిగిందని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. అలాగే ఇంకాఎవరైనా భూపాలపల్లి జిల్లాలో కంటి పొరల సమస్యతో బాధపడేవారు ఉంటే ఫోన్ నెంబర్ 9440903023 ను సంప్రదించ గలరని ఆయన ఒక ప్రకటనలో తెలియజేసారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎంతో మందికి ఉచిత రవాణా,ఉచిత భోజనం, ఉచిత మందులు,ఉచితంగానే ఆపరేషన్లు చేయించి వారిని వారి ఇంటి వద్ద క్షేమంగా చేర వేసినట్టు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలీ మారుతి తెలిపాడు. జిల్లాలో ఎవరైనా కంటి సమస్యతో బాధపడే వారు ఉంటే పైన పేర్కొన్న మొబైల్ నెంబర్ లో సంప్రదించగలరని పేర్కొన్నాడు.

## వసతి గృహాల్లో వంద శాతం విద్యార్థుల నమోదు తప్పనిసరి



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 19** వసతి గృహాల్లో వంద శాతం విద్యార్థుల నమోదు తప్పనిసరని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ అన్నారు. జిల్లావిద్యాశాఖఅధికారి భోజన్న షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్,బాలికల అభివృద్ధి అధికారిణి గౌసియా బేగం, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావులతో కలిసి అదనపుకలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్లో కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ల ప్రత్యేక అధికారులు ప్రిన్సిపల్స్తో మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం విద్యనుపటిష్ట పరిచేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నందున విద్యార్థుల నమోదు వందశాతం తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విద్యార్థులందరికీ నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ యూనిఫార్మ్స్ అందినవా లేవా అనిఅడిగి తెలుసుకున్నారు. బస్సు సౌకర్యం కొరకు ప్రిన్సిపల్స్ ప్రపోసల్స్ అందించాలని తెలియజేశారు పిల్లలు ఉపాధ్యాయులు సకాలంలో విద్యాసంస్థలకు చేరుకోవాలని అన్నారు హాస్టల్ న్యూ కామన్ డైట్ మెనూ లో పెరిగిన రేట్ల కనుగుణంగా సమకూర్చా లన్నారు. వైద్యశాఖఅధికారులు ప్రతిహాస్టల్లో స్కూలును సందర్శించాలని సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీఅధికారులు విద్యాసంస్థలలో ఉన్న ట్యాంకులను సందర్శించి పరిశుభ్రపరుస్తూ రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. అధికారులుకూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకుంటూ ఉత్తమ ఫలితాలను సాధించా లన్నారు.

## సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రిలిమ్స్-కమ్ మెయిన్ పరీక్షకు దరఖాస్తులు

### జిల్లా వెనుక బడిన తరగతుల అధికారి బి.రవీందర్

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 19:** హన్మకొండ బిసి.స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ,నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రంతో సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) పరీక్ష-2026 ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వంద మంది ప్రతిభావంతులైన విద్యర్థులకు జులై12న నిర్వహించే ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్తో ఎంపిక చేయడం జరుగుతుందని మరో 50 మంది అభ్యర్థులను గతంలో సివిల్ సర్వీసేస్ (ప్రీలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత పత్రాలతో నేరుగా టిజిబీసిఇ ఎస్టిటిసి(టిజి బిసిస్టడి సర్కిల్)రోడ్నంబర్ 8 లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059లో ఈనెల16నుంచిజూలై8లోగా దరఖాస్తు సమర్పించిన వారిని ఎంపిక చేయబడుతుందన్నారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ బోర్డింగ్, రవాణా సౌకర్యం కోసం నెలకు రూ5000/- స్టైఫండ్, రూ.5000/- బుక్ ఫండ్ ఒక్కసారి మాత్రమే అందించబడుతుందని,.గ్రంధాలయ సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. వంద మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల ధరఖాస్తులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.టిజిబిసిస్టడీసర్కిల్.సీజిజి.గౌట్.ఇన్ ద్వారా తెలుసుకోవచ్చు నన్నారు. ఈక్రింది ఫోన్ నెంబర్లు ద్వారా (హైదరాబాద్) 040-29303130,04024071178 ,సెల్.77803 59322 ,హనుమకొండ 0870-2571192, ద్వారా సంప్రదించాలన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 69,000...

# మరింత పెంచేందుకు కృషి

◆ వంద శాతం పుస్తకాలు, యూనిఫామ్ అందజేశాం: డిఇఓ భిక్షపతి



**మిర్యాలగూడ నవభూమి జూన్ 19:-** నల్గొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 69,000 నమోదైందని, సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి కోరారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 1438 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అందులో 229 జడ్పి, ఉన్నత పాఠశాలలున్నాయని 117 ప్రాథమికోన్నత 1,100 పైగా ప్రాథమిక పాఠశాలలున్నాయని తెలిపారు. కేజీబీవీ 27, ఆదర్శ పాఠశాలలు 17, యుఆర్ఎస్ ఒక పాఠశాల ఉన్నదని చెప్పారు. ఇప్పటివరకు 69 వేల మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని తెలిపారు. ఆగస్టు 31 నాటికి ప్రవేశాల గడువు ముగుస్తుందని అప్పటిలోగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షిత ఉపాధ్యాయులు ఉంటారని ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ మధ్యాహ్న భోజనం అందించబడుతుందన్నారు. నాణ్యమైన గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని తల్లిదండ్రులకు వివరించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. 100% పుస్తకాలు, ఒక జత యూనిఫాం విద్యార్థులకు అందజేశామన్నారు. జిల్లాలో పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు తీసుకున్నందుకు ఇప్పటికి నోటీసులు జారీ చేశామని సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా పాఠశాలలు నడపకూడదని సూచించారు. అనుమతులు ఒక పేరు పాఠశాలలో మరో పేరు మీద కొనసాగితే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులేని 24 పాఠశాలలను గుర్తించామని వాటిని మూసివేసామని ప్రస్తుత విద్యా సంవత్సరంలో పది పాఠశాలలను పున: ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 24 ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యాబోధన అందిస్తున్నామన్నారు. మరిన్ని పాఠశాలలలో ప్రీ ప్రైమరీ స్కూల్ ఎడ్యుకేషన్ కొనసాగించేందుకు ఉన్నత అధికారులకు ప్రతిపాదించామన్నారు. ఆయన వెంట ఎంఈఓ ఎల్.బాలునాయక్ ఉన్నారు.

# తెలంగాణ అభివృద్ధిలో కేంద్రానిదేపై చేయి

◆ గత 11 ఏళ్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు 'నామ్ కే వాస్తే' ◆ 11 ఏళ్లలో కేంద్రం అద్భుతాలు చేసింది
◆ దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ పాలనపై లేదు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కొందుర్గు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నరేంద్ర మోడీ 11 సంవత్సరాల అమృతకాల సుపరిపాలనను ప్రజలకు తెలియజేసేందుకు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 11 సంవత్సరాల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశానికి అనేక రకాలైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి దేశానికి స్వర్ణ యుగాన్ని తెచ్చింది అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వము కీలక పాత్ర పోషిస్తుందని, గత 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కాంగ్రెస్లు దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ 'నామ్ కే వాస్తే'గా నడుస్తున్నాయని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల లో ఎవరు ఊహించని విధంగా దేశంలో అద్భుతమైన సుపరిపాలనను అందించి దేశాన్ని వికసిత భారత్ గా మలిచేందుకు అనేక రకాలైన చట్టాలను తయారు చేసిందని అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద 12 కోట్ల టాయిలెట్ల నిర్మాణము, ఉజ్వల పథకం కింద 10 కోట్ల ఉచిత సిలిండర్ పంపిణీ, ఉచిత బియ్యం పంపిణీ, భీమా సేవలు, డిజిటల్ ఇండియా లో భాగంగా అందరికీ అకౌంట్లు, రోడ్లు, రైల్వేల అభివృద్ధి, ఉచిత కరోనా టీకాలు, ఆయుష్మాన్ భారత్, ఆవాస్ యోజన కింద అందరికీ పక్కా ఇండ్లు, ఇంటింటికి కులాయి నీళ్లు, విద్యుత్ వ్యవస్థ బలోపేతం, కిసాన్ సమ్మాన్ నిధి, ఫసలు బీమా యోజన, పంటలకు మద్దతు ధరల పెంపు, కాశ్మీర్ 370 ఆర్టికల్ తొలగింపు, ముస్లిం మహిళల రక్షణ కోసం త్రిపుల్ తలాక్ చట్టం, రామ మందిర నిర్మాణం, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్, రక్షణ రంగ బలోపేతము, బలమైన అంతర్జాతీయ సంబంధాలు, ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం అనేక రకాలైన చట్టాలను తీసుకువచ్చి తద్వారా 2047వ సంవత్సరం వరకు ప్రపంచంలో అగ్రగామి దేశంగా భారత్ ను నిలిపేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, శివారెడ్డి, కొమరబండ శ్రీశైలం, బలవంత రెడ్డి, పసుపుల ప్రశాంత్, బోయ అశోక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, కురుమయ్య, చంద్రశేఖర్ చారి, సురేష్, సున్నాల అంజయ్య, కార్తీక్ యాదవ్, సిద్దు, రామచంద్రయ్య, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### తుర్కయంజాల్ సహకార సంఘాన్ని

# సందర్శించిన పీఏసీఎస్ కార్యదర్శులు



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 19 (నవ భూమి ప్రతినిధి):** తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు సందర్శించారు. గురువారం సహకార విద్యలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పీఏసీఎస్ కార్యదర్శులు సంఘాన్ని సందర్శించి సంఘం అధ్యక్షులు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్, తెలంగాణ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు అందించే సేవలు, సంఘ అభివృద్ధికి కోసం తీసుకున్న నిర్ణయాలు, పనివిధానము తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సంఘం నిర్వహణ, సభ్యులకు అందించే సేవలో వివరాలను కొత్త కురుమ సత్తయ్య వారికి వివరించారు. రుణాల మంజూరి, రికవరీ వంటి అంశాలపై కార్యదర్శులకు వివరాలు అందించారు. అనంతరం సంఘ బ్రాంచీ బిఎన్ రెడ్డి నగర్, కోహెడా లోని సంఘం గోదాములను సదర్శించారు. ఈ కార్యక్రమంలో సీటీఐ ఫ్యాకల్టీ జీ ఈశ్వర్ రావు, సంఘం కార్యదర్శి వై రాందాస్, సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్డెక్కిన డిపాజిట్ పంచాయితీ..

# తిరిగి డబ్బులు ఇవ్వడంలేదని బాధితుల ఆవేదన

**వేలేరు, నవభూమి :** ఇద్దరి మధ్య పంచాయితీ చేస్తానని చెప్పి ఓ పెద్దమనిషి చెరో రూ.లక్ష రూపాయలు 2లక్షలు డిపాజిట్గా తీసుకుని పంచాయితీ నిర్వహించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్న ఘటన గురువారం రోడ్డుకెక్కింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలపల్లి గ్రామానికి చెందిన తూటిక మల్లమ్మ అనే వృద్ధురాలికి ఇద్దరు కూమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు కూమారులలో పెద్ద కుమారుడు మృతి చెందగా అతని భార్య రాజేశ్వరి చంద్రాపూర్లో సింగరేణి ఉద్యోగం చేస్తుండగా చిన్న కుమారుడు తూటిక శ్రీనివాస్ వరంగల్లో నివాసం ఉంటున్నాడు. అయితే తల్లి పేరు మీద ఉన్న 1.05 గుంటల వ్యవసాయ భూమిని తల్లిని ఎవరు చూసుకుంటే వారికి పట్టా చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే మల్లమ్మ ముగ్గురు కుమార్తెలు తల్లిని చూసుకుంటామని భూమిని తమ పేరు మీద పట్టా చేసుకున్నారు. కొన్ని రోజులు గడిచాక తల్లికి సేవలు చేయలేమని చెప్పి పట్టా పాసుపుస్తకాలు, తల్లి మల్లమ్మను చిన్న కుమారుడు శ్రీనివాస్ ఇంటి వద్ద వదిలివెళ్లారు. దీంతో శ్రీనివాస్ తమ వదిన అయిన రాజేశ్వరికి విషయం చెప్పాడు. అయితే శ్రీనివాస్, రాజేశ్వరిల మధ్య ఉన్న పంచాయితీని పెద్దమనుషుల సమక్షంలో చేస్తామని నమ్మించి గ్రామానికి చెందిన కూరపాటి అశోక్ అనే వ్యక్తి పట్టా పాసుపుస్తకాలతో పాటు, ఇద్దరి వద్ద చెరో రూ.లక్ష మొత్తం రూ.2లక్షలు డిపాజిట్గా వసూలు చేశారు. పంచాయితీ పెట్టకపోగా రాజేశ్వరి వద్దా తీసుకున్న డిపాజిట్ డబ్బులు తిరిగి ఇచ్చేశాడు.కానీ, శ్రీనివాస్ దగ్గర తీసుకున్న డబ్బులు ఇవ్వక గత ఆరు నెలలుగా ఇబ్బందులు పెడుతున్నాడని బాధితులు తెలిపారు. అతనిపై వేలేరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా సివిల్ వ్యవహారాలు కోర్టులో తెల్చుకోవాలని సూచించినట్లు చెప్పారు. మా అమ్మగారైన తూటిక మల్లమ్మను నేనే చూసుకుంటున్నప్పటికీ తన వద్ద తీసుకున్న డిపాజిట్ పైసలు ఇవ్వకపోగా ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపారు. పెద్ద మనిషి కూరపాటి అశోక్ నుండి ఎలాగైనా డబ్బులు ఇప్పించి తమకు న్యాయం చేయాలని బాధితుడు శ్రీనివాస్ కోరుతున్నాడు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు










**మిర్యాలగూడ నవభూమి జూన్ 19:-** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, యువ నాయకులు రాహుల్ గాంధీ 55వ జన్మదినం సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్, బకల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిదుల శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేస్ విద్యార్థులకు బుక్స్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేసెంట్స్ కు బ్రెడ్, ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా దేశ భవిష్యతయిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నోట్ బుక్స్ బహుమతిగా అందించారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరి తరపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన రాహుల్ గాంధీ కుటుంబం

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తికేశయ్య



**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 19( నవభూమి)** మండల పరిధిలోని లింగాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి గోపికృష్ణ, అంజయ్య, వీరయ్య ఆధ్వర్యంలో గురువారం జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్థికేశయ్య కేక్ కట్ చేసి మిఠాయిల, పండ్లు పంపిణి చేశారు అనంతరం మాట్లాడుతూ దేశం ప్రజల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం, ఇందిరమ్మ వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని దేశ ప్రజల కష్టాలను తీర్చగలిగే ఒకే ఒక్క నాయకుడు యువనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి వెంకటేశ్వర్లు, నాగయ్య, సైదులు, జానయ్య పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీని సన్మానించిన ఇనుగొండ వెంకటరెడ్డి, తూటి భాస్కర్ రెడ్డి

**మహాముత్తారం జూన్19 నవభూమి:** కాటారం డిఎస్పీ సూర్యనారాయణ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మహాముత్తారం మండలానికి చెందిన రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ తూటి భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్ గురువారం 06 మార్చి 2025



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కాటారం,జూన్ 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి అగ్ర నాయకుడు,లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్టింగ్ చేసి,రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడని, ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చిన దేశం కోసం, పార్టీ కోసం పని చేస్తున్నారని పేర్కొన్నాడు. ఎస్సారెసి ప్రాజెక్ట్ పునాది వేసింది రాహుల్ గాంధీ తాత గారైన జవహర్ లాల్ నెహ్రూ అని తెలిపారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని,ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎందుకడుతూ ప్రజల పక్షాన ఉన్నారని పేర్కొన్నాడు.కాటారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల కేజీబివిలో అసౌకర్యాలపై కలెక్టర్ ఇలా త్రిపాఠి అసహనం

### గ్రూపులు కట్టి విద్యార్థినులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవంటూ ఆగ్రహం



**మిర్యాలగూడ/దామరచర్ల నవభూమి, జూన్ 19:-** దామరచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి పాఠశాలల్లోని సమస్యలను తెలుసుకున్నారు. కేజీబీవీ పరిసరాలను, వంటగదులను, టాయిలెట్స్ ను, పారిశుద్ధ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. బోధనకు అవసరమైన కనీసం చాక్ పీసులు, బల్లలు ఏర్పాటు చేయలేదని, విద్యార్థులను నేలపై కూర్చోబెట్టి బోధించడంపై కేజీబీవీ ప్రత్యేక అధికారీ అరుణపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాలయంలో ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రూపులుగా ఏర్పడి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని తన దృష్టికి వచ్చినట్లు, ఇలా గ్రూపులు కడితే శాఖాపర చర్యలు తప్పవని ఆగ్రహించారు. ఒక దశలో ప్రత్యేక అధికారిని సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. రాజకీయ నాయకులతో పైరవీలు చేస్తే చర్యలు డబల్ ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. కేజీబీవీపై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఇఓ బొల్లారం బిక్షపతి, ఎంఇఓ ఎం.బాలాజీ నాయక్, తహసిల్దార్ జవహర్లాల్ ఉన్నారు.

## రేపు అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 19** రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోనిధర్మకంచ మినీస్టేడియంలో ఉదయం7గంటలకు నిర్వహించే ఉత్సవాల వేడుకలను ఘనంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.ఈకార్యక్రమానికి. కలెక్టరేట్,అధికారులు,సిబ్బంది, తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు ప్రస్తుత జీవనశైలిలోప్రజలుఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమన్నారు అట్టియోగఆసనాలను ఈకార్యక్రమంద్వారా అవగాహన కల్పిస్తారని.తప్పకఅందరూ ప్రతి రోజు ఆచరించాలని సూచించారు.ప్రతి ఆరోగ్యఉపకేంద్రం,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సామాజిక ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు,అన్ని గ్రామ పంచాయతీలు ,అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్ల, కాలేజీలలో ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తప్పకుండా జరపాలని కలెక్టర్ కోరారు.ఈయోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగకి సౌకర్యవంతంగా ఉండే దుస్తులను (వైట్ కలర్ టీ షర్ట్, వైట్ కలర్ ప్యాంట్) ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తండాలు, గ్రామాల అభివృద్ధి

### జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం తాండల, గ్రామాల అభివృద్ధికి పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచమ్మ గడ్డ తాండ శ్రీను నాయక్ పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక చరవతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై సంతోషంగా వారు ముగ్గు పోసుకుని ఇంటి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. బాలానగర్ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి గురువారం ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన వారికి ముగ్గు పోసి ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కూడా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని శ్రీను నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తాండవాసులు, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు భరోసా పూర్తి స్థాయిలో అమలు చేయాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి
- 9 మండలాలకు రైతు భరోసా నిలిపివేత అన్యాయం
- వ్యవసాయ శాఖ మంత్రికి బీఆర్ఎస్ బృందం వినతి
- జిల్లాలోని రైతులందరికీ భరోసా నిధులు విడుదలకు డిమాండ్





**ఇబ్రహీంపట్నం, జూన్ 19 (నవభూమి ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లాలో అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని రైతులకు ఇతర రైతుల మాదిరిగానే రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చివరి మూడు, నాలుగు రోజులుగా వర్షాకాలం సీజన్ పంటలకై రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం అందించడం ప్రారంభించిందని చెప్పారు. అయితే రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, బాలాపూర్, మహేశ్వరం, శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట, శేరిలింగంపల్లి మండలాల్లోని 48,184 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న 36,220 మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ కాలేదని తెలిపారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతులమేనని, వ్యవసాయం చేస్తూనే ఉన్నామని, అందువల్ల తమకు కూడా పెట్టుబడి సహాయం అందించాలని అన్నారు. కొంతమంది రైతులకు మాత్రమే రైతు భరోసా అమలు చేయడం అన్యాయమన్నారు. వచ్చే 10 రోజుల్లో ఆయా మండలాలకు చెందిన రైతులకు కూడా రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షం భారీ స్థాయిలో ఉద్యమానికి దిగుతామని స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేశ్, మాజీ జడ్పీటీసీ కర్నాటి రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు విఠల్ రెడ్డి, కిషన్ గౌడ్, ఆకుల యాదగిరి, పాశం దామోదర్, పశ్చ భాష, బూడిద రాంరెడ్డి, అంజిరెడ్డి, జేర్కొని రాజు, బుగ్గరాములు, నిట్టు జగదీశ్వర్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కాలేజీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల




**హనుమకొండ-నవభూమి :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బిఏ, బీకాం, బీఎస్సీ, 2,4,6(రెండవ, నాలుగవ, ఆరవ) సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య వల్లూరి రామచంద్రం, కేయు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ పాల్గొని ఫలితాలను ప్రకటించారు. ఈ సందర్భంగా కేయూ వీసీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి గల కళాశాలలో పరీక్షల ఫలితాలు వెనువెంటనే విడుదల చేయడం జరుగుతుందని, ఉత్తీర్ణత శాతం కూడా బాగా పెరుగుతుందని ఆయన అన్నారు.ఇందులో రెండవ సెమిస్టర్ లో 1255 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 1236 మంది పరీక్ష రాయగా 620 మంది విద్యార్థులు (50.16) శాతం ఉత్తీర్ణత సాధించారు. 4(నాలుగవ), సెమిస్టర్ లో 952 మంది రిజిస్టర్ చేసుకోగా 927 మంది పరీక్ష రాయగా 540 మంది విద్యార్థులు (58.25%) ఉత్తీర్ణిత సాధించారు, అదేవిధంగా 6(ఆరవ సెమిస్టర్ లో) 765 మంది రిజిస్టర్ చేసుకోగా 742 మంది పరీక్ష రాయగా 582 మంది విద్యార్థులు 78. 44) శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో 59.97% ఉత్తీర్ణత సాధించినట్లు ఉపకులపతి పేర్కొన్నారు.2. బి ఏ విభాగం రెండవ సెమిస్టర్ లో 345 మంది మహిళలు పరీక్షకు హాజరు కాగా, 160 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా 112 పురుషులు పరీక్షకు హాజరుకాగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీకాం విభాగంలో 154 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా బీకాం ఫైనాన్స్ విభాగంలో మహిళా విద్యార్థులు 22 మంది పరీక్ష రాయగా ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు.పురుష విద్యార్థులు ఆరుగురు పరీక్ష రాయగా, ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో మహిళలు 317 మంది పరీక్ష రాయగా 124 మంది ఉత్తీర్ణత సాధించారు. 200 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 137 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా బిఎ ఆనర్స్ విభాగంలో మహిళలు 18 మంది పరీక్ష రాయగా 8 మంది ఉత్తీర్ణత ఇద్దరు పురుష విద్యార్థులు పరీక్ష రాయగ ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.నాలుగవ సెమిస్టర్ లో బీఏ విభాగంలో మహిళలు 230 మంది పరీక్ష రాయగా 121 మంది ఉత్తీర్ణత సాధించారు, పురుషులు 72 మంది పరీక్ష రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తిరిత సాధించారు. బీకాం విభాగంలో 153 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 90 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 66 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో 223 మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా 113 మంది ఉత్తీర్ణత సాధించారు, పురుషులు 133 మంది పరీక్ష రాయగా 107 మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ (సోషయాలజీ) విభాగంలో 14 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ఐదు మంది పాస్ అయ్యారు. ఆరుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ విభాగంలో ఐదు మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు, పురుష విద్యార్థులు ఒక్కరు పరీక్ష రాయగా ఒకరు ఉత్తీర్ణత సాధించారు.ఆరవ సెమిస్టర్ బిఏ విభాగంలో 197 మంది మహిళా విద్యార్థుల పరీక్ష రాయగా, 160 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. కామర్స్ విభాగంలో 96 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 59 మంది ఉత్తీర్ణత సాధించారు, 71 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 64 మంది ఉత్తీర్ణత సాధించారు.బీఎస్సీ విభాగంలో 177 మంది మహిళలు పరీక్ష రాయగా 119 మంది ఉత్తీర్ణత సాధించారు, 121 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 108 మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ సోషియాలజీ విభాగంలో 11 మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా ఏడుగురు ఉత్తీర్ణత సాధించారు. నలుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా నలుగురు వ్యక్తిగత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ విభాగంలో ఐదుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఐదుగురు పాసయ్యారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీలత పరీక్షల నియంత్రణ అధికారి సుధీర్, డాక్టర్. గిరిప్రసాద్ అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులలో అలసత్వం

**వేలేరుపాడు, నవభూమి :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. గురువారం వేలేరు మండలంలోని పలు గ్రామాలలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పైలట్ గ్రామం శాలపల్లిలో సూమారు 79 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాగా 36మంది గృహ నిర్మాణాలు చేపట్టారు. అయితే వారిలో ఆరుగురికి మాత్రమే బిల్లులు రావడంతో ఎమ్మెల్యే కడియంకు గ్రామస్తులు బిల్లులు రావడంలేదని చెప్పారు. దీంతో అక్కడే ఉన్న హౌసింగ్ కార్పొరేషన్ డీఈ, ఏఈలను పిలిచి బిల్లులు ఎందుకు చెల్లించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లుల చెల్లింపులో జాప్యం చేస్తే సహిందేది లేదని హెచ్చరించారు.సబ్ స్టేషన్ నిర్మాణ పనుల పరిశీలన మండలంలోని పీచర శివారులో 132/33కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కడియం పరిశీలించారు. పనులు జాప్యంగా జరుగుతుండటంతో కొంత అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. 132/33కేవి సబ్ స్టేషన్ పనులు పూర్తి చేస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో ప్రారంభించి మరో సూమారు రూ.100కోట్లతో 220/33కేవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఆనంతరం పీచర గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు.కాగా పీచరలో 43ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా గ్రామస్తులు కొంతమంది మరిన్ని ఇండ్లు మంజూరు చేయాలని కోరగా మరో 25 ఇండ్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్ కొమి, ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, హౌసింగ్ కార్పొరేషన్ డీఈ సిద్దార్థ నాయక్, ఎంపీవో భాస్కర్, నాయకులు బిల్లా యాదగిరి, మల్లికార్జున్, రాజిరెడ్డి, రవీందర్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, రాంగోపాల్‌రెడ్డి, సద్దాంహుస్సేన్, ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల పీహెచ్సీలో వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండాలి

### భవిత కేంద్రంలో నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి





**మిర్యాలగూడ/దామరచర్ల, జూన్ 19:-** మండల కేంద్రమైన దామరచర్లలో తనిఖీలతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హల్ చల్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్, మందుల స్టాక్ ను, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వచ్చిన రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఆసుపత్రిలో చేర్చుకొని వైద్యం అందించాలని, కేసులు సీరియస్ గా ఉన్నప్పుడు మాత్రమే నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి, ఇతర ఆస్పత్రులకు సిఫారసు చేయాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉన్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలోని పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తూ ఏర్పాట్లను పరిశీలించారు. భవిత కేంద్రంలో నిర్మాణంలో ఉన్న టాయిలెట్లను పరిశీలించారు. ఆక్టివిటీ రూమ్ లో నూతన సాంకేతికతను ఉపయోగించి విద్యార్థులకు కృత్యాధార పద్ధతిలో బోధించడం జరుగుతుందని, ఫిజియోథెరపీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిఇఓ బిక్షపతి, మండల ప్రత్యేక అధికారి పత్యానాయక్, మండల వైద్యాధికారి ఆడోత్ నాగేశ్వరరావు, మండల విద్యాధికారి బాలాజీనాయక్, తహసిల్దార్ జవహర్ లాల్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**చేగుంట-నవభూమి:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ సంరక్షకుడు పార్లమెంట్ సభ్యులు ప్రతిపక్ష నాయకులు లి"""' శ్రీ రాహుల్ గాంధి పుట్టిన రోజు సందర్బంగా దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేమ్ ఓద్దీన్ అద్వర్యం లో చేగుంట ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ, వడియారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ %డ% పెన్ పంపిణీ, గాంధీ చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ గారు మరియు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లివడ్ల నవీన్ కుమార్‌లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయినీ శ్రీకాంత్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొజమీల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు %టూ% సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, సేవాదళ్ పూర్ర ఆగం సీనియర్ నాయకులు మైనారిటీ నాయకులు నదిమ్, అయిత పరంజ్యోతి, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, కన్యరాం సతీష్, నవీన్ నాయక్,జెల్సింగ్ నాయక్, బాస రాజు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లును ఆమోదించాలి

### తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం ప్రధాన కార్యదర్శి,ఏనుగుతల.యాదగిరి



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 19** దేశవ్యాప్తంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లునుఆమోదించాలనితెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం ప్రధానకార్యదర్శి ఏనుగుతల.యాదగిరి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ జాగృతి,యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ గౌరవనీయులు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జూలై 17న రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకో నిర్వహిస్తున్న కార్యక్రమానికి తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్రకమిటీ సంపూర్ణమద్దతుప్రకటిస్తుందని ప్రధాన కార్యదర్శి ఏనుగుతల.యాదగిరి తెలిపారు